# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

- సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం
- కాంగ్రెస్ బూటకపు హామీలను ప్రజలు నమ్మరు
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


భువనగిరి కలెక్టరేట్ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న అనాజీపురానికి చెందిన వివిధ పార్టీల నాయకులు

బీబీనగర్, నవంబర్ 7 : కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుర్రాలదండి, జంపల్లి, నీలతండా, పెద్దపలుగు తండా, మాధారం, రావిపహాడ్, రావిపహాడ్‌తండా, మగ్దుంపల్లి, గొల్లగూడెంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూటకపు హామీలతో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నాయకులు పగటికలలు కంటున్నారన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆదరించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ 9 ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ఉందని తెలిపారు. అనంతరం మండలంలోని గుర్రాలదండిలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ధరావత్ రాజునాయక్‌తో పాటు పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణితాపింగళ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రవికుమార్ పాల్గొన్నారు.


తాజ్‌పూర్‌లో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ తాజ్‌పూర్ గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు గులాబీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు జనగాం పాండు, అనాజీపురం ఎన్నికల ఇన్‌చార్జి సూరేపల్లి రమేశ్, తాజ్‌పూర్ సర్పంచ్ బొమ్మారపు సురేశ్, ఓరుగంటి రమేశ్‌గౌడ్, ఆనాజీపురం గ్రామశాఖ అధ్యక్షుడు బత్క అశోక్, అరవింద్ పాల్గొన్నారు.


జంపెల్లిలో రోడ్‌షోకు హాజరైన ప్రజలు

# బీఆర్‌ఎస్‌కు బ్రహ్మాండమైన మెజార్టీ

**మరోసారి పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు ఖాయం**

- భువనగిరి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసిన పైళ్ల
- కాంగ్రెస్ హామీలన్నీ నీటిమూటలే..
- రెండు, మూడు రోజుల్లో ట్రిబుల్ ఆర్ బాధితులను కలుస్తా..
- త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు కృషి
- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

యాదాద్రి భువనగిరి, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ) : ఆలేరు, భువనగిరిలో బీఆర్‌ఎస్ అభ్యర్థులు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుపొందనున్నట్లు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలక్రుష్ణారెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12స్థానాలను బీఆర్‌ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తన శక్తి వంచన లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు. నియోజకవర్గంలో పైళ్ల శేఖర్‌రెడ్డికి మంచి పేరుందని తెలిపారు. మంగళవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఎవరూ ఊహించని విధంగా రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు తదితర సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మరోసారి గెలిస్తే.. పెండింగ్ హామీలన్నీ అమలు చేస్తారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు ఎక్కడా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పథకాలన్నీ నిర్వీర్యం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హామీలన్నీ నీటిమూటలేనని, వారు పాలించే రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. ఆ పార్టీ ఇంకా అభ్యర్థులను ప్రకటించలేని దౌర్భాగ్య పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుందని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దారని, అంబేద్కర్, అమరుల స్థూపం స్ఫూర్తి నింపేలా ఉన్నాయన్నారు.

### రెండు, మూడ్రోజుల్లో ట్రిబుల్ బాధితులను కలుస్తా..

తెలంగాణ రాబంధుల వశం కాకుండా ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలన్నారు. చిన్నచిన్న భేదాభిప్రాయాల, ఇగోలు పక్కనబెట్టి బీఆర్‌ఎస్ గెలుపు కోసం ఏకంకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని పీక్కతినేందుకు, దోచుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. దళిత బంధుపై ప్రతిపక్షాలు దురుద్దేశపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. దశలవారీగా దళితబంధు అమలవుతుందని, దీనిపై ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఎస్సీలు అధైర్యపడవద్దన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పొందుపరిచారని గుర్తు చేశారు. బీసీ బంధుపై కూడా గందరగోళ పరిచే ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికే అనేక బీసీ కులాలను ప్రభుత్వం ఆదుకుందని వివరించారు. మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ స్వచ్ఛమైన జలాలు వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే ట్రిబుల్ బాధితులను కలుస్తానని, సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని ఎమ్మెల్యే, జిల్లా మంత్రి, సీఎం దృష్టికి తీసుకెళ్తానని, న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. బుధవారం వేములకొండ నుంచి బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి

- మరోసారి ఆశీర్వదించాలి
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, నవంబర్ 7 : పట్టణంలోని ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆర్యవైశుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులు ఏకతాటిపై ఉండి మరోసారి తనను దీవించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, నాయకులు గోమారి సుధాకర్‌రెడ్డి, చెన్నస్వాతి మహేశ్, గాదె శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన ఆర్యవైశ్యులు

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


- ఎంపీపీ నరాల నిర్మల


భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 7 : సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బీఎన్ తిమ్మాపురంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికి అనుక్షణం శ్రమించే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దొంకేన ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, ఎంపీటీసీ ఉడుత శారదాఆంజనేయులు, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, పాల సంఘం చైర్మన్ గజ్జి గోపాల్, మాజీ పాలసంఘం చైర్మన్ జిన్న నర్సింహ, యూత్ అధ్యక్షుడు ఎండీ బాబా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


తిమ్మాపురంలో బీఆర్‌ఎస్ కార్యాలయ్యాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నిర్మలావెంకటస్వామి

## బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

వలిగొండ, నవంబర్ 7 : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలోని పులిగిల్లలో ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనితారెడ్డి, వెల్వర్తి గ్రామంలో ఆయన కుమార్తె మన్వితారెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ఆరోపణలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతానరేందర్‌రెడ్డి, సర్పంచులు జక్క వెంకట్‌రెడ్డి, పసల అన్నామేరి, ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, కొమిరెల్లి సంజీవరెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, డేగల పాండరి, ఎంపీటీసీ మల్లేశం, మాద శంకర్‌గౌడ్, బుగ్గ మల్లేశం, కొలను మహేందర్‌రెడ్డి, కొలను రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, మద్దెల మంజుల, కల్కూరి రాములు, నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, పిట్టల కుమార్, నాగిల్ల యాదగిరి, వేముల విజయలక్ష్మి, గన్నెబోయిన కవిత, కడవేరి సరోజ, బుడిగె కలమ్మ, పరకాల కవిత, గుండు శేఖర్ పాల్గొన్నారు


బీబీనగర్ : పులిగిల్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి


బీబీనగర్ : వెల్వర్తిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల కుమార్తె మన్వితారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మీశ్రీనివాస్, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు రావుల శేఖర్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు తడక రమేశ్, అంకం పాండు, చింతకింది కిరణ్, మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, ప్రధాన కార్యదర్శులు చిలువేరు బాలనరసింహ, సీత శ్రవణ్, కౌన్సిలర్లు దేవరాయకుమార్, గుండు మధు, కర్నాటి రవీందర్, నాయకులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : 12వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్